క్లుప్తంగా

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

కమిషనర్ బండి శేషన్న



తెనాలిఅర్బన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భోజనం వడ్డించే సమయంలో గ్లౌజ్‌లు తప్పనిసరిగా ధరించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న సూచించారు. మార్కెట్‌యార్డులోని అన్న క్యాంటీన్‌ను శనివారం ఉదయం ఆయన పరిశీలించారు. రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారు.

అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన



తెనాలిఅర్బన్: తెనాలి పురపాలక సంఘ పరిధిలోని మెప్మా విభాగం ఆధ్వర్యంలో మున్సిపల్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన లభించింది. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను పరిశీలించి అవసరమైన వస్తువులు, పిండి వంటలు, పచ్చళ్ళను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మెప్మా సీఎంఎం విజయకుమారి మాట్లాడుతూ శుక్ర, శనివారాల్లో నిర్వహించిన అర్బన్ మార్కెట్‌కు మంచి స్పందన లభించిందన్నారు. నెలలో రెండు రోజులు దీనిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి



కుంచవరం(కొల్లిపర): రెవెన్యూ సదస్సుల ద్వారా గతంలో పరిష్కారం కాని భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తహసీల్దారు జి.సిద్ధార్థ వెల్లడించారు. శనివారం మండలంలోని కుంచవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలువురు రైతులు తమ భూసమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వంశీ కృష్ణా, వీఆర్‌వో భాషా, దేవాలయ కార్యనిర్వహణాధికారి ఈవో బి.పద్మావతి, రైతులు పాల్గొన్నారు.

సీపీఐ వ్యవస్థాపక వేడుకలను జయప్రదం చేయాలి

పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జంగాల అజయ్ కుమార్



తెనాలి: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అన్ని నియోజకవర్గాల్లో, గ్రామ గ్రామాన, పట్టణ వార్డుల్లో జరిగే అరుణపతాక ఆవిష్కరణ, ప్రదర్శనలు బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జంగాల అజయ్ కుమార్ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన సమావేశంలో కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబర్ 26వ తేదీ నాటికి సీపీఐ పార్టీ వందేళ్లలోకి అడుగిడుతుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో వీరోచితమైన పోరాటాల చరిత్రకు వారసులు కమ్యూనిస్టులని చెప్పారు. తెనాలి టౌన్ సీపీఐ పార్టీ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు మాట్లాడుతూ వంద సంవత్సరాల వ్యవస్థాపక దినోత్సవాన్ని తెనాలిలో వాడవాడలా గ్రామస్థాయిలో అరుణ పథకాన్ని ఆవిష్కరించి ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గండు శివ, కార్యదర్శి చెన్నూరి సాయి ,భూమేష్, తేజ, పవన్ ,యశ్వంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల హాథీరామ్ మఠం ఆస్తులు పరిరక్షించాలి

తెనాలి: తిరుమలను పరిపాలించి బాలాజీ భగవానుని భక్తుల నెందరినో తయారుచేసి నాటి రాజుల గౌరవాన్ని పొందిన మహనీయ భక్తాగ్రేసరుడు శ్రీస్వామి హాథీరామ్ బావాజీ అని, తిరుమలలోని హాథీరామ్ మఠాన్ని, ఆస్తులను పరిరక్షించాలని కోరుతూ శ్రీస్వామి హాథీరామ్ బావాజీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తిరుమలలోని హాథీరామ్ మఠానికి పాలకమండలిని నియమించాలనీ, టీటీడీ బోర్డులో బంజారాలకు స్థానం కల్పించాలని, హాథీరామ్ మఠం ఆస్తుల పరిరక్షణ, హాథీరామ్ భక్తులైన బంజారాలకు మఠంలో ఉచిత వసతి, భోజనం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పి.రాములు నాయక్, కె.భానునాయక్, కె.రామ్‌చంద్ నాయక్, కె.రాములు నాయక్ పాల్గొన్నారు.

జగనన్న హయాంలో సంక్షేమ పాలన

- మాజీ ఎమ్మెల్యే శివకుమార్
- వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శివకుమార్



శ్రీమహాత్మా సేవాశాంతి ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేస్తున్న శివకుమార్

తెనాలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న అయిదేళ్లలో సంక్షేమ పాలన ఎలా ఉండాలో ఆచరించి చూపిందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో పేదలకు గరిష్ఠంగా సంక్షేమం అందినట్టు గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నేతృత్వంలో పలుచోట్ల సేవాకార్యక్రమాలు, జన్మదిన కేక్ కటింగ్‌లను ఘనంగా జరుపుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం, పార్టీ నాయకుడు కాళిదాసు వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా వేడుకలను స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని గోశాలలో జరిపారు. మాజీ ఎమ్మెల్యే శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక చేతులమీదుగా కేక్ కట్‌చేసి, పేదమహిళలకు చీరెలను పంపిణీ చేశారు. గోశాలలోని గోవులకు పచ్చిమేతను అందజేశారు. అక్కడే మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో లేకపోయినా సేవాకార్యక్రమాలతో పార్టీ తరపున ప్రజలకు తోడ్పడుతున్నట్టు శివకుమార్ వెల్లడించారు. జగన్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా చేసినందుకు గర్వపడుతున్నానని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రజలు జగన్ పాలనను గుర్తుచేసుకుంటున్నారని చెబుతూ ప్రజల మనసులను మళ్లీ గెలుచుకుంటామని చెప్పారు. పార్టీ నాయకులు కాళిదాసు వెంకటేశ్వరరావు, పెదలంక వెంకటేశ్వర్లు, కుర్రా శ్రీను, కఠారి హరీష్ మాట్లాడారు. స్థానిక కౌన్సిలరు తోట రఘురాం, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, మన్నవ ప్రభాకర్, కౌన్సిలరు గడవర్తి సాయిహరేరామ్, దేసు శ్రీనివాసరావు, బూరెల దుర్గాప్రసాద్, మల్లెబోయిన రాము, కాళిదాసు సత్యం, తన్నీరు శివశంకరరావు, నల్లగొర్ల నాగేశ్వరరావు, కోలా వాసు, ఎస్‌వీ బ్రహ్మం, యలవర్తి సాంబశివరావు, హనుమారెడ్డి, ఎస్‌ఆర్‌కే శర్మ, కొడాలి క్రాంతి, మునిపల్లి వంశీ, షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం...

తొలుత బుర్రిపాలెంరోడ్డులోని శ్రీమహాత్మా సేవా



కొల్లిపరలో కేక్ కట్ చేస్తున్న అన్నాబత్తుని శివకుమార్



24వ వార్డులో కేక్ కట్ చేస్తున్న వెంకటేశ్వరరావు

శాంతి ఆశ్రమంలో వృద్ధులకు మాజీ ఎమ్మెల్యే శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక చేతులమీదుగా అన్నదానం చేశారు. చుక్కా ఆనందబాబు, చుండూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరగిన కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకుడు వజ్రాల రామలింగాచారి, ఉన్నవ చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ అయితానగర్ ప్యాడిసన్ పేటలో అత్తోట చంటి, పల్లెరత్నం, అత్తోట చంటి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. జన్మదిన కేక్‌ను కట్‌చేశారు. అంతకుముందు చెంచుపేట డొంకరోడ్డులోని జాన్‌పాల్, బండ్లమూడి నాని తదితరుల ఆధ్వర్యంలో వేడుకలను జరిపారు. మాజీ ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొన్నారు.

రూరల్ మండల గ్రామాల్లో...

సాయంత్రం చావావారిపాలెంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జరిపారు. యువజన విభాగం అధ్యక్షుడు కుర్రా జస్వంత్, పరశా రాజు, జెట్టి మధు బాబు, మిడతల రాజేష్, నీలా విజయ్ పరశా ప్రశాంత్, పాలేటి సన్నీ, సీహెచ్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు. కంచర్లపాలెంలో రెండు వేర్వేరుచోట్ల జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరిపారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం, పార్టీ గ్రామనాయకుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెలే శివకుమార్ పాల్గొన్నారు.ఆయా కార్య క్రమాల్లో పాదిలి శ్రీనివాసరావు, కోపల్లె సురేష్ బాబు, యర్రగుంట్ల రవీంద్రబాబు, రావుల పాటి అనిల్, కె.వంశీ, కె.స్వామి, కంచర్ల రాజేష్ పర్యవేక్షించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని కేక్‌ను కట్‌చేశారు.

తూములూరులో అన్నదానం

కొల్లిపర: మండలంలోని కొల్లిపర, తూములూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు ,యువత, కార్యకర్తలు శనివారం అట్టహాసంగా మాజీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెనాలి నియోజకర్గ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కొల్లిపర గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ప్రధాన కూడలిలో స్థానిక నాయకులతో మమేకమై కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్ని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, సర్పంచ్ పిల్లి రాధిక, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, కొల్లిపర గ్రామపార్టీ కన్వీనర్ భీమవరపు శివకోటిరెడ్డి, ఎంపీటీసీ ఝాన్సీ, ఈదా యస్వంత్‌రెడ్డి, జొన్నల శివారెడ్డి, పిల్లి గంగాధర్, మంద్రురాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తూములూరు గ్రామంలో ఈమని హరికోటిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి, యువత జై జగన్ అంటూ కేరింతలు కొట్టారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాణావత్ అరుణాబాయ్, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఈమని హరికోటిరెడ్డి, పాలకేంద్రం అధ్యక్షుడు ఉయ్యూరు ఉమమహేశ్వరరెడ్డి, ఈదా హర్షవర్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మానందరెడ్డి, తూములూరు ఎంపీటీసీలు అవుతు బసవపున్నారెడ్డి, మర్రెడ్డి మాధవి, హరికోటిరెడ్డి యూత్ ,బేతాల భూషణం, కొల్లి రాఘవ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తూములూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు, యువత



తూములూరులో అన్నదానం చేస్తున్న నాయకులు



దుప్పట్ల పంపిణీ చేస్తున్న అనిల్‌కుమార్, శ్రీనివాసరావు

పేదలకు దుప్పట్లు పంపిణీ

తెనాలిరూరల్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని తెనాలి మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పినపాటి అనిల్ కుమార్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కొలకలూరు గ్రామంలో కాల్వ కట్ట వెంబడి నివసించే నిరుపేదలైన సంచార జాతుల వారికి మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని దుప్పట్లను అందజేశారు. కొలకలూరు గ్రామ వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కొలకలూరి పాపారావు, మండల యువత ఉపాధ్యక్షుడు షేక్ అజ్గర్ అలీ, ఉన్నం అఖిలేష్, కోలాంటి సుధా, కొలకలూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

24వ వార్డులో

తెనాలిఅర్బన్: సంక్షేమ రథసారధి వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని 24వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ పెదలంక లక్ష్మిలావణ్య, బీసీ సెల్ నాయకులు పెదలంక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం సాయంత్రం మారీసుపేట రెండుగేట్ల మధ్యలో ఘనంగా నిర్వహించారు. అక్కడ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిండనూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేకల సురేష్, ఎ.సిమోను, కారుమంచి రవికుమార్, ఎ.రవీంద్ర, కృష్ణారెడ్డి, కిరణ్, పినపాటి అనిల్, పెద్ద సుభానీ, రాజశేఖర్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

- రూ.25 కోట్లతో గ్రామీణ రహదారులు
- రూ.3 కోట్లతో తెనాలిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ క్లబ్ కాంప్లెక్స్
- నెలాఖరుకు సత్యనారాయణ పార్కు సుందరీకరణ పూర్తి
- రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

తెనాలి: నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్టు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నియోజకవర్గానికి రూ.25 కోట్లను కేటాయించినట్టు చెబుతూ వాటితో తెనాలి, కొల్లిపర మండలాల్లోని గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మిస్తామని చెప్పారు. తెనాలిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వివరాలను తెలియజేశారు. క్రీడలను ప్రోత్సహించేందుకని సువిశాలమైన క్రీడామైదానం తీసుకొస్తామని చెబుతూ రూ.బుర్రిపాలెం రోడ్డులోని 1.76 ఎకరాల సువిశాల మున్సిపల్ భూమిని సేకరించి రూ.3 కోట్ల అంచనాతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ క్లబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడతామని తెలిపారు. అందులోనే వాలీబాల్, బాస్కెట్ బాల్ కోర్టుల నిర్మాణంతోపాటు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పట్టణ సత్యనారాయణ పార్కులో రూ.20 లక్షలతో సుందరీకరణ పనులను చేపట్టామని గుర్తుచేస్తూ, నెలాఖరుకు పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. పట్టణ పరిధిలో నిఘా కెమెరాల ఏర్పాటును పరిశీలిస్తున్నామని చెప్పారు. తెనాలి, గుంటూరు, విజయవాడ ప్రధాన రహదారుల విస్తరణ, మెరుగైన వైద్య సదుపాయాలు, రక్షిత మంచినీటి పథకం ద్వారా నీటి సరఫరా, తెనాలి కళాకారుల సంస్కృతి తదితర అంశాలను ప్రాథమికంగా తీసుకుని తెనాలి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెనాలి- మంగళగిరి రోడ్డు మరమ్మతులను పూర్తిచేస్తామన్నారు. రానున్న సంక్రాంతి లోపు పలు అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా చూస్తామన్నారు. వీరితో జనసేన నాయకులు తోటకూర వెంకట రమణారావు, జాకీర్‌హుస్సేన్ తదితరులున్నారు.

కొత్త ఆలోచనలతో శాశ్వత పరిష్కారం చూపుతాం

తెనాలిఅర్బన్: కొత్త ఆలోచనలతో పట్టణంలోని పలు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బుర్రిపాలెం రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ముందుగా రైతుబజార్ వెళ్ళి అక్కడ విక్రయిస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. అలాగే కూరగాయాల ధరలపై ఆరా తీశారు. అనంతరం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. విస్తరణ పనులు ఒక ప్రణాళికబద్ధంగా చేయాలని సూచించారు.

మున్సిపల్ ఉద్యోగులకు నూతన వస్త్రాలు పంపిణీ



తెనాలిఅర్బన్: తెనాలి పురపాలక సంఘ పరిధిలోని క్లాస్-4 ఎంప్లాయిస్‌కు, పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు శనివారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా షెడ్డులో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బండి శేషన్నలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉద్యోగులకు మూడు జతల బట్టలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. దీని కోసం మున్సిపల్ నిధులు వెచ్చించినట్లు తెలిపారు. మొత్తం 143 మందికి వీటిని పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అనుపమ, ప్రసాద్, శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ షాపుల కోసం దరఖాస్తు చేసుకోండి

కొల్లిపర: ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు మండలంలో వివిధ గ్రామాలల్లో ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాల డీలర్ల కోసం నిబంధనలకు లోబడి అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దారు జి.సిద్ధార్థ తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 11 గ్రామాలల్లో ఖాళీలు ఉన్నాయి అని తెలిపారు. అవి కొల్లిపరలో రెండు అవి (బీసీ-బీ మహిళ కి ఒకటి, మరొకటి ఎస్సీ మహిళ), వల్లభాపురంలో రెండు (ఓసీ), తూములూరులో ఒకటి (ఓసీ), పిడపర్రులో ఒకటి (ఎస్‌సీ), దావులూరులో ఒకటి (బీసీ-ఎ), హనుమాన్ పాలెంలో ఒకటి (ఓసీ), బొమ్మువానిపాలెంలో ఒకటి (ఓసీ), మున్నంగిలో ఒకటి (ఓసీ), చివలూరులో ఒకటి (ఓసీ) లకు ఆయా గ్రామాలలో కేటగిరి వారిగా మొత్తం 11 ఖాళీలు ఉన్నాయి పేర్కొన్నారు. ఆయా గ్రామాలల్లో ఆసక్తి కలిగిన అభ్యర్థులు 40లోపు వయసు కలిగి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు ఈనెల 30వ తారీకు లోపల అభ్యర్థులు నిర్దేశించిన నమూన ఫారముతో తెనాలిలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో స్వయంగా అందజేయటం లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపాలన్నారు. వచ్చిన అర్జీలను ఉన్నత అధికారులు పరిశీలించి జనవరి 5వ తారీకు తెనాలిలో అభ్యర్థులకు ఉదయం 9 గంటల నుంచి రాత పరీక్షా నిర్వహించి ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులను 1.5 నిష్పత్తిలో ఎంపిక చేసి వారి జాబితా సాయంత్రం సబ్ కలెక్టర్ వారీ కార్యాలయంలో నోటిస్ బోర్డులో ఉంచుటారు. ఇలా ఎంపికైన వారికి 6వ తారీకున ఉదయం 10 గంటలకు తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఇంటర్యూకి హాజరు కావాలి. ఇంటర్యూకు వచ్చే వారు తమ వెంట ఒరిజనల్ సర్టిఫికెట్స్ తీసుకురావాలన్నారు. దరుఖాస్తు చేసుకునే వారు తప్ప కుండా నోటిఫికేషన్ లో ఉన్న ప్రతి అంశాన్ని క్షుణంగా చదివిన తరువాత మాత్రమే అర్జీ పెట్టు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు రాజేష్ , ఆర్‌ఐ వంశీకృష్ణా, పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



కేక్ కట్ చేస్తున్న న్యాయమూర్తులు

ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు

తెనాలిరూరల్: నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అని క్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని పలువురు న్యాయమూర్తులు పేర్కొన్నారు. తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ షరీఫ్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్‌లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బేతాళ ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులకు సీనియర్ న్యాయవాద గుమస్తాలని ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా కోర్టు సిబ్బందికి, బార్ అసోసియేషన్ అటెండర్‌ని సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి హరిదాసు గౌరీ శంకర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజోపయోగంగా రెవెన్యూ సదస్సులు



అర్జీదారులతో మాట్లాడుతున్న మంత్రి మనోహర్, పక్కన సబ్‌కలెక్టర్

తెనాలిరూరల్: రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సదస్సులతో ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర పౌరసరఫరా, ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి మండలం పెదరావూరు గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఉదయం నుండి జరిగిన కార్యక్రమంలో సాయంత్రం మంత్రి మనోహర్ పాల్గొని అర్జీదారులతో మాట్లాడారు. గ్రామస్తులు, రైతులు తమ తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సదస్సులో రైతులకు సంబంధించిన పలు సమస్యల్ని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని, అలానే ప్రజా సమస్యలు కూడా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఏడాదికి ఒక సారి కాకుండా తరచూ సదస్సులు నిర్వహిస్తే రైతుల సమస్యలు తీరతాయని చెప్పారు. సదస్సులో సర్వే కోసం తొమ్మిది, మ్యుటేషన్ కోసం 15 అర్జీలు వచ్చాయి. సబ్ కలెక్టర్ సంజనాసింహ, ట్రైనీ ఐఏఎస్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, తహసీల్దార్ గోపాలకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెనాలిలో ఫ్లెక్సీ వివాదం

సర్దిచెప్పిన పట్టణ ప్రణాళికా సిబ్బంది

తెనాలిఅర్బన్: చెంచుపేటలో కూటమి పార్టీకి చెందిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం వివాదాస్పదంగా మారింది. దీంతో ఆ పార్టీకి చెందిన నాయకులు వైఎస్సార్ సీపీపై ఆరోపణలు చేస్తూ ఆ ఫ్లెక్సీలను తొలగించాలని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ టి.శివన్నారాయణ అక్కడకు చేరుకుని వారిని శాంతిపజేసి అన్ని ఫ్లెక్సీలను తొలగింపజేశారు. ఈ సంఘటన తెనాలిలో శనివారం జరిగింది. తెనాలి చెంచుపేటలో కొందరూ కూటమి నాయకులు మంత్రి మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజాల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు నేపథ్యంలో పార్టీ నాయకులు సమీపంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం మనోహర్ ఫొటోను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. దీనికి వైఎస్సార్ సీపీ నాయకులే కారణమని ఆరోపిస్తూ కూటమి నాయకులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఏసీపీ శివన్నారాయణ తన సిబ్బందితో అక్కడకు వెళ్లి బాధ్యులను గుర్తిస్తామని హామీ ఇచ్చి వారిని శాంతింపజేశారు. ఎవరూ అనధికారికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అనంతరం అక్కడ ఉన్న కూటమి, వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలను తొలగించారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఏసీపీ శివన్నారాయణ

గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న డాక్టర్ సాంబశివుడు, పక్కన శశిధరరావు

తెనాలిరూరల్: వరికి గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిట్టుబాటు ధరతో కొనాలని డిమాండ్ చేశారు. తెనాలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అధిక వర్షాలు వరదలతో రైతులు ఇప్పటికే నష్టాలపాలయ్యారని, గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ని అవమానపరుస్తున్నట్టుగా అమిత్‌షా మాట్లాడటం, దేశ ప్రజలను అవమానించినట్లేనని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ తరఫున నిరసన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నూరు నాగ సూర్య శశిధర రావు మండల పార్టీ అధ్యక్షుడు కర్లపూడి బుల్లియ, ఓబీసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గురప్రు ద్వారకా శ్రీనివాస్, ఆలా కృష్ణ, శివకుమార్, శివన్నారాయణ, స్టీవెన్ బాబు, అయ్యప్ప, భీమా రమేష్, రాయప్ప, శంకరరావు, కోటేశ్వరరావు, సుబ్బారావు, నాగూర్, కార్తీక్, వీరాస్వామి, శ్రీను, మల్లికార్జునరావు పాల్గొన్నారు.